

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు
రూరల్ నియోజకవర్గంలోని 20వ డివిజన్ ఆర్.టి.ఓ ఆఫీస్ రోడ్ నుడా పార్క్ కి సమీపంలో పార్క్ కాలనీలో రూ. 45 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. నిర్వహించిన ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాస్ రావు, తాతూరు సురేష్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగా రెడ్డి, స్వర్ణ వెంకయ్య, పార్టీ సీనియర్ నాయకులు , యేసునాయుడు, సిహెచ్ హరిబాబుయాదవ్, మల్లు సుధాకర్ రెడ్డి, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

టిడిపి నేతల గృహ నిర్బంధం..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ నేపథ్యంలో జిల్లాలో కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం తెల్లవారుజామున అరెస్ట్ నేపథ్యంలో టిడిపి జిల్లా ముఖ్యనేతలను గృహ నిర్బంధం చేశారు. నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని పోలీసులు ఇంట్లో నిర్బంధించారు. పోలీసులకు ఆయనకు వాగ్వాదం జరిగింది. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని పోలీసులు ఇంట్లో నిర్బంధించడంతో జగన్ ఫ్లెక్సీలను ఇంట్లోనే తగుల బెట్టారు. ఇతర నేతలను బయటకు రానివ్వలేదు. ఆర్‌టిసి బస్సులను నిలిపివేశారు. ప్రజలు ఇతర వాహనాల్లో తమ గమ్య స్థానాలకు వెళ్లారు. పెద్ద ఎత్తున ఖర్చులు చేసు కున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పోలీసులు పికెట్ పేరుతో టిడిపి నేతలు, కార్యకర్తలు ఇళ్లలో విశ్రాంతి తీసుకున్నారనే విమర్శలు వచ్చాయి.

- ❍టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్
- ❍144 సెక్షన్ అమలు
- ❍ఆర్‌టిసి బస్సుల నిలిపివేత
- ❍తెలుగు తమ్ముళ్ల మొద్దు నిద్ర
- ❍పోలీసుల తీరుపై ఆగ్రహం

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్‌ల నేపథ్యంలో జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు శనివారం తెల్లవారు జాము నుంచే144 సెక్షన్ అమల్లో తెచ్చారు. 4గంటలకే నేతల ఇళ్ల ముందు పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. మాగుంట లేవుట్‌లోని నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వద్ద పోలీసులు హంగామా చేశారు. పోలీసులతో కోటంరెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి వద్దే నిరసన వ్యక్తం చేశారు. న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టిడిపి జిల్లా కార్యాలయం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని ఇంట్లో నిర్బంధించారు. బయటకు వచ్చి ఫ్లెక్సీలు తగుల బెట్టారు. పోలీసులను ప్రతిఘటించి కదిలించి రోడ్డుపైకి వచ్చిన పరిస్థితి లేదు.టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఇంట్లో నుంచి మీడియాతో మాట్లాడారు. వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో ఖండించారు. జిల్లాలో ఎక్కడా నేతలు, కార్యకర్తలు స్పందించిన పరిస్థితి కనిపించలేదు. పోలీసులు మాత్రమే హడావుడి చేశారు తప్ప, ఆపార్టీ నేతల నుంచి సరైన నిరసన వ్యక్తం చేయలేదనే విమర్శలు వచ్చాయి. రాష్ట్రమంతా వేలాది మందిప్రజలు బయట కొచ్చారు. నెల్లూరులో మాత్రం అలాంటి పరిస్థితులు కనిపించలేదు. కోవూరులో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, కావలి ప్రాంతంలో బీద గిరిధర్, సాయంత్రం నెల్లూరు నగరంలో వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఆదివారం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు దీక్షలకు పిలుపునిచ్చారు.

ఇంటి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరులో జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న నేతలు

న్యాయ పోరాటం చేస్తాం..

షేక్‌అబ్దుల్ అజీజ్
టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును, టిడిపి నేతల గృహ నిర్బంధాలను ఖండిస్తూ నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నగరంలోని హరినాథపురంలో గల తన నివాసం నుంచి మీడియాతో మాట్లాడారు.....స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబునాయుడు ఏ చట్ట ప్రకారం అరెస్ట్ చేశారని. స్కిల్ డెవలప్‌మెంట్ పెద్ద కుంభకోణం అని ప్రచారం తప్ప ఇందులో ఎలాంటి వాస్తవాలు లేవని ఇది కేవలం రాజకీయ కక్షతో చేసిన పని మాత్రమేనని పేర్కొన్నారు. డిజైన్ టెక్స్ సంస్థ ఆకౌంట్ ఫ్రీజ్ చేసి నిధుల స్తంభింపచేసినప్పుడు కోర్టు వైసిపికి చివాట్లు పెట్టి ఆ డబ్బు నేరానికి సంబంధించింది కాదని ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.టీడీపీ హయాంలో 2.13 లక్షల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి 72,000 మందికి ఉద్యోగాలు కల్పించామని దీనిని కుంభకోణం అని ఏ విధంగా అంటారని ప్రశ్నించారు హైకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ చేసిన 18 నెలలు విచారణ అధికారులు లేకుండా కోర్టు నుంచి కనీస అనుమతి తీసుకోకుండా డిజి స్థాయి అధికారి ఏ చట్ట ప్రకారం అరెస్ట్ చేశారని ప్రశ్నించారు.

జిల్లాలో 144 సెక్షన్ అమలు

ప్రజాశక్తి-నెల్లూరు
కలెక్టర్ కార్యాలయం నుంచి వెలువడిన ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్‌పి కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రతిపక్ష పార్టీ నాయకుడు నారాచంద్రబాబు నాయుడిని పోలీసులు అరెస్టు చేయడంతో రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న శాంతి భద్రతల దష్ట్యా, ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు, అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా సెక్షన్ 144 సెక్షన్ కింద జిల్లా వ్యాప్తంగా నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సభలు, ర్యాలీలు నిర్వహించరాదు. నలుగురికి మించి బహిరంగ ప్రదేశాలలో గుమిగూడరాదన్నారు.అందులకు అతిక్రమించిన యెడల చట్ట పరమైన కఠిన చర్యలకు భాద్యులగుదురని, ఈ నేపథ్యంలో పోలీసు వారికి ప్రతి ఒక్కరూ సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

సోమిరెడ్డితో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

హౌస్ అరెస్టులు అప్రజాస్వామికం : సిపిఐ

ప్రజాశక్తి-నెల్లూరు
అక్రమ అరెస్టుల ద్వారా నియంత పరిపాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడాన్ని, రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నాయకుల్ని ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ చేయడాన్ని సిపిఐ జిల్లా కమిటి తీవ్రంగా ఖండించింది. శనివారం అల్లీపురం ప్రాంతంలోని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో సిపిఐ నాయకులు కలిసి టిడిపి నాయకులు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు తమ సంఘీభావం తెలియజేశారు. రైతు సంఘం జిల్లా కన్వీనర్ షాన్‌వాజ్ మాట్లాడారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, రఫీ, షరీఫ్ పాల్గొన్నారు.

బోధనేతర పనులతో

ఉపాధ్యాయులపై భారం : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు
రాష్ట్ర ప్రభుత్వం బోధనేతర పనుల పేరుతో ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేసి విద్యాభోధన సక్రమంగా చేయడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు సుమారు 5700 పేజీలతో నూతన పాఠ్య పుస్తకాలు, వర్క పుస్తకాలను సరిదిద్దే పని ఉపాధ్యాయులకు ప్రభుత్వం కేటాయించి తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి విద్యాసంస్కరణల వల్ల 14 వేల పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయని తెలిపారు. ప్రభుత్వ అధికారులే ప్రభుత్వ పాఠశాలలను , విద్యారంగాన్ని తూల నాడటం దేనికి సంకేతమో ప్రభుత్వం చెప్పాల న్నారు. పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను కించపరుస్తున్న పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శులు మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎష్ ఏదైనే కార్పొరేట్‌కు లాభం తప్ప, ఉద్యోగులకు ఏ మాత్రం లాభం చేకూరేది కాదన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌర వాధ్యక్షులు కొమ్మోజీ, శ్రీనివాసరావు, కార్యదర్శులు నవకోటేశ్వరరావు, టి.రఘుపతి రెడ్డి, ఎస్‌ఎస్ నాయుడు, యుటిఎఫ్ జిల్లా కన్వీనర్ హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీదేవి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఆఫీసు బ్యారెర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్ వెంకటేశ్వర్లు

డిజిటల్ తరగతులపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు
స్థానిక కస్తూరిబా కళాక్షేత్రంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం విద్యా సదస్సు జరిగింది. తొలుత టోఫెల్ పరీక్షకు సంబంధించిన విషయాలను ఆయన విద్యార్థులు ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు వినియోగించాలన్నారు. యూ ట్యూబ్‌లోనూ చాలా వీడియోలు ఉంటా యన్నారు. ప్రతీ చాప్టర్‌లో ఎన్నో స్థాయిలలో ప్రశ్నలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులు అన్నిటింటిని పరిచయం చేయాలని సూచించారు. అనంతరం బైజుస్ కంటెంట్,డిజిటల్ తరగతుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలు అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రవీణ్ ప్రకాష్ సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సదస్సు విజయమైనందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రవీణ్ ప్రకాష్ చెప్పిన ప్రతి విషయాన్ని విద్యార్థులు అర్థం చేసుకుని సాంకేతిక బోధనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నాడు- నేడు ద్వారా విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

టిడిపి పాలనలో అవినీతి మయం : కాకాణి

ప్రజాశక్తి -పొదలకూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన అంతా అవినీతిమయంగా సాగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. పొదలకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సిఎం పదవి చేపట్టాక అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడి ప్రజాధనాన్ని లూటీ చేశారని దుయ్యబట్టారు. ఆది నుంచి చంద్రబాబు నాయుడి ఆస్తిపాస్తులు, చంద్రబాబు కుటుంబ నేపథ్యం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమేనన్నారు. సమావేశంలో పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, వైయస్సార్ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సోమా అరుణ,కోణం చిన్న బ్రహ్మయ్య, లక్ష్మీ కళ్యాణి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్, సోమా భాస్కర్, ఎస్కే అంజాద్, బి. భారతమ్మ, వేణుగోపాల్ రెడ్డి, శివశంకర్ ఉన్నారు.

గృహసారథులకు సూచనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రానున్న ఎన్నికల్లో టిడిపి పాల్పడే కుట్రలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు సూచించారు. శనివారం అయన మండలంలోని ఇస్కాపాలెం, కోవెరపాలెం, పాపిరెడ్డిపాలెం గ్రామాల వాలంటీర్లు, గృహ సారథులతో పత్యేక సమావేశం నిర్వహించారు. సురేంద్రబాబు మాట్లాడుతూ గృహసారథులు వాలం టీర్లను రానున్న ఎన్నికల్లో అప్రమత్తంగా తెలిపారు. కుట్రలు, మోసాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని సురేంద్ర బాబు విజ్ఞప్తి చేశారు. వాలంటీర్లు, స్థానిక వైసిపి నాయకులు ఉన్నారు.

చట్టం ముందు అందరూ సమానమే..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మాజీ సిఎం చంద్రబాబు చట్టానికి అతీతుడేమీ కాదని, అయన అరెస్ట్ లో వైసిపి ప్రభుత్వం కుట్ర లేదని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం అయన ఇక్కడ మాట్లాడారు. నేరస్తులు ఎంతటి వారైనా చట్టం ముందు అందరూ సమానమేనన్నారు.

చంద్రబాబు అరెస్టు అన్యాయం : పోతుల

ప్రజాశక్తి-కందుకూరు :తల కిందులుగా తపస్సు చేసినా చంద్రబాబు నాయుడు పై అవినీతి మచ్చ వెయ్యడం సాధ్యం కాదని మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు పేర్కొన్నారు. జగన్ రెడ్డి ఎంత కక్షతో రగిలిపోతున్నాడో దానికి చంద్రబాబు అరెస్టే నిదర్శనమని, చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఏదైనా ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని, ధర్మ పోరాటంలో న్యాయమే గెలుస్తుందన్నారు.

లివర్ వ్యాధుల నివారణపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కందుకూరు :లివరు వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. శ్రీమతి వి సుబ్బలక్ష్మి మెమోరియల్ ఆసుపత్రుల్లో కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, చెన్నై గ్లోబల్ సిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో లివర్ స్కీనింగ్ క్యాంపు శనివారం జరిగింది. మహీధర్ రెడ్డి మాట్లాడుతూ లివర్ సంబంధ వ్యాధులు వస్తే చాలా ఖరీదుతో కూడిన వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. ఏ అవయవం అయినా వైద్యానికి తక్కువ ఖర్చు అవుతుంది గానీ, లివరు సంబంధం ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకోవాలంటే రూ. 25 లక్షల ఖర్చు అవుతుందన్నారు. వ్యసనాలకు బానిసలు అయిన వారు ఈ వ్యాధి భారిన ఎక్కువగా పడుతు న్నారన్నారు. అందువల్ల వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ వి సాకేత్ ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు ముందుకు వచ్చినందుకు ఆయన్ను ఎంఎల్‌ఎ అభి నందించారు. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ డాక్టర్ రజనీకాంత్ వ్యాధి నివారణకు పలు సూచనలు చేశారు. 67 మంది ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ 'మానుగుంట'

మాట్లాడుతున్న డాక్టర్ పివి రజనీకాంత్

టిడిపి కార్యకర్తల ఆగ్రహం

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు
టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో టిడిపి శ్రేణులు భగ్గుమన్నాయి. తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ర్యాలీలు చేపట్టాయి. చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా రెండు మూడుసార్లు పార్టీ నాయకులు కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాటలు, వాగ్వాదం జరిగింది. చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేశారని తెలియగానే, పార్టీ శ్రేణులు ఉలిక్కిపడ్డాయి. అయితే పోలీసులు ముందస్తుగా ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు ముఖ్య నేతల ఇళ్ల వద్ద తెల్లవారుజాము నుంచే కాపలా కాసి, ఇళ్లలోంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. నాగేశ్వరరావు స్వగ్రామం బడేవారిపాలెంలో పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి, ఇంటి నుంచి బయటికి వెళ్ళవద్దు అంటూ ఆయనపై ఒత్తిడి పెంచారు. అయితే తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేస్తే, మౌనంగా ఎలా ఉంటామని, తప్పనిసరిగా రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేస్తామని నాగేశ్వరరావు తేల్చి చెప్పారు. దీంతో పోలీసులకు ఆయనకు మధ్య వాగ్వాదం మొదలైంది. ఈలోపు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు బడేవారిపాలెం రావడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. నాగేశ్వరరావుతోపాటు ముఖ్య నాయకులు పోలీసుల నుంచి చాకచక్యంగా తప్పించుకుని కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడినుంచి ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వైపు బయలుదేరగా ప్రారంభంలోనే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పార్టీ శ్రేణులు పోలీసులను తోసుకుంటూ ర్యాలీగా ముందుకు సాగారు. అక్కడ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన చేపట్టారు. సీఎం డౌన్ డౌన్, సైకో పోవాలి, చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలి అంటూ పార్టీ కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ప్రధానంగా యువకులు మహిళలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. పామూరు రోడ్డు జంక్షన్ వద్దకు ర్యాలీ చేరుకోగానే, పోలీసులు పార్టీ శ్రేణులను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు ఏ తప్పు చేయకపోయినా, కుట్ర చేసి అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ సీనియర్ నాయకులు కండ్రా మాల్యాద్రి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నాదెళ్ళ వెంకట సుబ్బారావు, రాష్ట్ర కమిటీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, బత్తిన ఆదెమ్మ, షేక్ రూబీ, తన్నీరు కొండలరావు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బొద్దులూరి కొండలరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, ఉమ్మనేని సుబ్బారావు, పోలుబోయిన శ్రీను, బెల్లం కష్ణమోహన్, సుదర్శి శ్రీను, నియోజవర్గ కమిటీ నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి, ఉన్నారు.

రాపూరు :టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ టిడిపి నాయకులు ధర్నా చేపట్టారు. వెంకటగిరి నియోజకవర్గం, రాపూరు పట్టణ అధ్యక్షులు, ఏదోటి కోటి, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు, చిల్లువూరి రమణమ్మ, ఐటీడీపి మండల కోర్డినేటర్ తమిసెట్టి సాయి, పార్టీ నాయకులు సంకల పాపయ్య, తెలుగు యువత అధ్యక్షులు, లక్కకుల భాస్కర్, పరందమిరెడ్డి బాలయ్య, శేషం పెంచలయ్య రాజా, గోపి, సింహాద్రి, బి సాయి, నాగరాజు, మహేష్, సైదాదుపల్లి అంకయ్య పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ ముమ్మాటికీ వైసిపి కుట్రేనని తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి కార్యదర్శి కొణతం రఘుబాబు ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్‌ను రఘుబాబు శనివారం తీవ్రంగా ఖండించారు.అయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విషయంలో కక్ష పూరితంగా వ్యవహారిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుడ్లూరు : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును అరెస్టుకి నిరసనగా గుడ్లూరులో టిడిపి కార్యకర్తలు స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర శనివారం ఉదయం నుంచి ధర్నా చేయడంతో పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు. మండల టిడిపి నాయకులు ఇళ్లకు చేరుకున్న పోలీసులు జనిగర్ల నాగరాజు, మద్దసాని కష్ణ, చెన్నారెడ్డి మహేష్ తదితరులను హౌస్ అరెస్టు చేయడంతో హౌస్ అరెస్టుకు నిరసనగా టిడిపి కార్యకర్తలు స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించారు.

సిఎం ఫ్లెక్సీ దగ్ధం

ప్రజాశక్తి-నెల్లూరు :మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష పార్టీ నాయకులు నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నగరంలో టిడిపి శ్రేణులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫ్లెక్సీని దగ్ధం చేశారు. శనివారం టిడిపి నాయకులు , మాజీ మంత్రి పి.నారాయణ, టిడిపి నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి పిలుపు మేరకు సిటీ నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. నిరసనకు బయల్దేరిన కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డిని బాలాజీనగర్ పోలీసులు అడ్డుకున్నాయి. ఆయన ఇంటి చుట్టూ పోలీసు వలయం నడుమ పరాహా కాశారు. దీంతో కోటంరెడ్డి ఇంట్లోనే నిరసన తెలిపారు. జగన్ ఫ్లెక్సీనీ తగలబెట్టారు. జగన్ సైకో లాగా తయారయ్యాడని మండిపడ్డారు. మాగుంట లే అవుట్ ప్రాంతంలోని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని హౌస్ అరెస్టు చేసేందుకు ఆయన ఇంట్లోకి పోలీసులు వెళ్లారు. దీంతో ఎంఎల్ఎ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తన ఇంట్లోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. రోడ్డుపై బైటాయించి పోలీసు చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ కార్పొరేటర్ ఉచ్చిభువనేశ్వర్ ప్రసాద్, ఆకుల హనుమంతు, పసుపులేటి మల్లికార్జున్,పెంచిల్ చౌదరి, అంచురి శ్రీనివాసులు నాయుడు, , ఇంకబల్,మహేంద్ర రెడ్డీ,వెంకహయ్య యాదవ్, సుజన్, రియాజ్,సుధా,సాయి రామ్, శుభహన్ బాషా పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వం రద్దు చేసిన మెమో పాసింజర్ రైళ్లను తిరిగి పునరుద్ధరించేందుకు కృషి చేయాలని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. శనివారం నగరంలోని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి నగరం నుంచి తడ వరకు ప్రయాణిస్తూ ఉద్యోగం చేసుకుంటున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఈ మెమో రైళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. కరోనా ఆంక్షల వల్ల గత రెండేళ్ల నుంచి పాసింజర్ రైళ్లను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వేణుగోపాల్ రెడ్డి, కిరణ్, పతాంజనేయులు, రత్నయ్య,హాఫీజ్,అంకయ్యసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో

18,270 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-లీగల్ :జిల్లావ్యాప్తంగా లోక్ అదాలత్ నిర్వహించిన కేసుల్లో 18,270 కేసులు పరిష్కారమయ్యాయి.శనివారం జాతీయ లోక్ అదాలత్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లోక్ అదాలత్ చైర్మన్ సి.యామిని ఆదేశాల మేరకు సెక్రటరీ నిర్వహించిన ఈ లోక్‌అదాలత్‌లో కోటి 14 లక్షల 43వేల, 556 రూపాయలు బాధితులకు చెల్లించుటకు ఆయా కంపెనీలు, సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా నెల్లూరు అదాలత్ ద్వారా 7150 కేసులు, గూడూరు 1972, కోవూరు 2,236, కావలి 1110, వెంకటగిరి 2,248, కోట 1110, నాయుడుపేట 76, సూళ్లూరుపేట 999, ఆత్మకూరు 1159, ఉదయ గిరి 210 కేసులు పరిష్కారమయ్యాయి.కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కపర్ది, సెక్రటరీ కె.వాణి, మొదటి జూనియర్ సివిల్ డెడ్ భరద్వాజ, ఐదవ అదనపు జూనియర్స్ జడ్జి దేవిక మొబైల్ కోర్టు లావణ్య రైల్వే కోర్టు పి వినోద్ కంపెనీ ప్రతినిధులు న్యాయవాదులు కక్ష దారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరులో శనివారం జరిగిన జాతీయ లోక్ పదాలతో 2829 కేసులు రాజీ ద్వారా పరిష్కారం అయ్యాయి. ఇందులో అమలు పిటిషన్లు 6, ప్రీలిటికేషన్ కేసులు ఆరు, పెట్టి కేసులు 2591 , సివిల్ కేసులు పది పరిష్కారం చేయడం జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి ఎన్ విజయ్ బాబు ప్రెసిడెంట్ ఆఫీసర్ గా వ్యవహరించారు. సభ్యులుగా న్యాయవాదులు బివి శేషయ్య ,బి వెంకటేశ్వర్లు ,వ్యవహరించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ నిఖిల్ రెడ్డి తోపాటు సభ్యులు గా శంషుద్దీన్, కే హరి కోటేశ్వరరావు ,ఎస్ పవన్ కుమార్, వై సాంబశివరావు ,సిహెచ్ హరికష్ణ వి శ్రీధరనాయుడు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బి రమేష్ పాల్గొన్నారు.

నెల్లూరులో బజాజ్ అలియంజ్ కార్యాలయం

నెల్లూరు : భారతదేశంలోని ప్రముఖ ప్రయివేటు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరులో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్2, 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని లక్ష్యంగా పెట్టుకుంది, ఇది దేశంలో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడంలో మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడంలో అండగా ఉంటుంది.కొత్త కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, జియో డిస్ట్రిబ్యూషన్ హెడ్ రోహిత్ జైన్ మాట్లాడారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ ఆయుషా, కరిష్మా, వైద్యాధికారులు ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకంలో భాగంగా శనివారం 16 మంది గర్భిణులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు వారి వివరాలను ముందుగా ఆరోగ్య ఆశ కార్యకర్తల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వార అందే పౌష్టికాహారంతో పాటు శక్తి వంతమైన ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ రాజశేఖర్ రాజు, పిహెచ్ఎన్ సుశీలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

తురకపల్లిలో 'కాకర్ల' వైద్య సేవలు

ప్రజాశక్తి-ఉదయగిరి : దుత్తలూరు మండల పరిధిలోని తురకపల్లిలో నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఎన్‌టిఆర్ సంజీవని రథంతో ఉచిత వైద్య సేవలను అందించారు. శనివారం దుత్తలూరు మండలం తూరకపల్లి వైఎస్ఆర్ బొమ్మ అరుగు వద్ద 109వ రోజు అనారోగ్య సమస్యలున్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 118 మంది గ్రామస్తులను వివిధ ఆరోగ్య సమస్యలు 87 మంది కంటి చూపును డాక్టర్లు పరీక్షించి ఉచితంగా 207 మందికి ట్రస్టు ద్వారా ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు వైద్య శిబిరాన్ని సందర్శించి సంజీవని ఆరోగ్య రథం అందిస్తున్న వైద్య సేవలను గ్రామస్తుల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామంలోని సమస్యలపై చర్చించారు. మహిళల అభివృద్ధి తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసి మహిళలకు బ్యూటీషియన్ 20 మంది టైలరింగ్ 25 మంది రెండో బ్యాచ్ శిక్షణ ఇస్తున్నామన్న క్యాంటీన్ 137వ రోజు 625 మంది తమ ఆకలిని తీర్చుకొన్నారన్నారు.

ఎంపిడిఒగా దేవరకొండ ఈశ్వరమ్మ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి ఎంపిడిఒగా దేవరకొండ ఈశ్వరమ్మ శనివారం బాధితులు చేపట్టారు. ఆమె ప్రకాశం జిల్లా సిఎస్‌పురం ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడ ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో సమీక్షించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సచివాలయ ద్వారా అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. అధికారులు సహకరించాలని ఆమె కోరారు.

పాఠశాలలో ప్రవాస భారతీయుల సందర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కదిరినాయుడు పల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు డాకటర్ రామిరెడ్డి ఓబుల్‌రెడ్డి సతీమణి డాక్టర్ సుమిత్ర, వారి కుమార్తెలు డాక్టర్ అర్చన, డాక్టర్ హరిణి, అల్లుళ్లు డాక్టర్ కెల్విన్, క్రిష్ స్థానిక స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సుజాతమ్మ చారిటబుల్ ట్రస్ట్, రామిరెడ్డి గంగిరెడ్డి-రామ లక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాఠశాలకు, విద్యార్థులకు అందుతున్న సేవా కార్యక్రమాలను సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదనీ, విద్య ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలమని, ఈ ప్రాంత విద్యాభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలను అందించడానికి ఎప్పటికీ ముందుంటామన్నారు. ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ పై రెండు ట్రస్టుల సేవలు అమోఘమని, ఈ ట్రస్ట్ సేవలను ఉపయోగించుకొని ఎంతోమంది విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగారని, ఈ ప్రాంత ప్రజలు రామిరెడ్డి ఓబుల్ రెడ్డి, వారి సోదరులకు ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్తులు వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సూర్యా రెడ్డి, డాక్టర్ రామచంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మెగా లోక్‌అదాలత్

ప్రజాశక్తి-కావలి : స్థానిక సబ్ కోర్టు ఆవరణలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జీ ఎం.శోభ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఖర్చు కాలయాపన లేని అంతిమ తీర్పును, అలాగే ఇరు పార్టీల వారు సమ న్యాయం పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్ కేసులు అన్ని కలిపి 1186కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. అలాగే సుమారు కోటి రూపాయల నగదు సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి, స్పెషల్ మెజిస్ట్రేట్ పరుశురామ్, కావలి న్యాయవాద సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఐ.వి.రామిరెడ్డి, జయప్రకాష్, న్యాయ వాదులు శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కలీం రోజ్గార్, కెన్నడీ, సురేంద్ర రెడ్డి, సుబ్బానాయుడు, ఎ.సాయిప్రసాద్, జె.శ్రీదేవి, పి.సునీల్ కుమార్ సింగ్, ఇతర జూనియర్ న్యాయ వాదులు, లోక్‌అదాలత్ మెంబర్ మాలకొండారెడ్డి, పోలీసులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

బార్ కౌన్సిల్‌లో హైకోర్టు జడ్జి సందర్శన

ప్రజాశక్తి-కావలి : కావలి న్యాయవాదుల సంఘం (బార్ కౌన్సిల్)లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనకు కావలిలో అదనపు జిల్లా జడ్జి కోర్టును తక్షణమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఐ.వి.రామిరెడ్డి, జయప్రకాష్, కావలి కోర్టు న్యాయమూర్తులు ఎం.శోభ, వరలక్ష్మి, పరశురామ్, న్యాయవాదులు హాజరయ్యారు.

చంద్రబాబునాయుడును జైల్లోనే ఉంచాలి

– కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాపకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - కావలి : రూ.118కోట్ల స్కిల్ డెవలప్‌మెంట్ అవినీతి కేసులో మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారని, ఆయనను 14 ఏళ్ళు జైల్లో పెడితే రాష్ట్రంలో ప్రజలు ప్రశాంతంగా ఉంటారని, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఆయన పట్టణంలోని 39వ వార్డులో "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "దొంగ, గజదొంగ, ఆలీబాబా 40దొంగల గురువు చంద్రబాబు"ను, సాక్ష్యాధారాలతో, మెయిల్స్‌తో సహా బయటపెట్టి, డైరెక్ట్‌గా పోలీసులే పట్టుకుంటే ఆయనకు నోటమాట లేదన్నారు. ఆయనను ప్రజాసంఘాలు, దత్తపుత్రుడు ప్రశ్నించాలన్నారు. తనను విమర్శించేందుకు టిడిపికి కొమ్ముకాస్తున్న కొన్ని సంఘాలు, అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, అధికారపక్షాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రైతులు పంటపొలాలకు పోయేరోడ్డు వేసుకునేందుకు, జగనన్న ఇళ్లు కట్టుకునే ప్రజల అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన గ్రావెల్‌ను అధికారుల అనుమతులు తీసుకుని తోలుకొస్తున్నామన్నారు. దానికోసం లబ్ధిదారులు వారికి అందుబాటులో ఉన్నచోట తవ్వుకుని తెచ్చుకుంటున్నారని తెలిపారు. గతంలో ఇప్పటి టిడిపి ఇన్‌ఛార్జి ఉన్న నాయకుడు, ఆయనకు ఎమ్మెల్యేగా బీఫారం ఇప్పిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి ఒకాయన కలిసి, గ్రావెల్ మాఫియాగా ఏర్పడటంతో అక్కడ గోతులు తీసి గ్రావెల్ తోలుకున్నారని తెలిపారు. వాళ్ళ రైలు కట్ట మీద 3వ లైను వేసే గ్రావెల్ తవ్వడంతో ఏర్పడిన గోతుల్లోకే ఇటీవల కొందరు లబ్ధిదారులు తమ ఇళ్లకు బేస్‌మెంట్ కోసం మట్టిని తవ్వి తీసుకుంటున్నారని, దాన్ని బూచిగా చూపించి, పసుపులేటి సుధాకర్ అనేవ్యక్తి ఒక అఖిలపక్షం, ఏమీ తెలియని వ్యక్తి, కెజిఎఫ్ 1,2,3, అంటూ డ్రామా పెట్టి, వీడియోలు తీయించి ఎంఎల్ఎ అవినీతి ఇది అని ప్రచారం చేస్తున్నారని [illegible]. ఆయన తెలిసి తెలియక ఆరోపణలు చేస్తే [illegible] చంద్రబాబును నిలదీసి అడగాలన్నారు. అంతేగాని అనవసరపు ఆరోపణలు చేయకూడదన్నారు. పచ్చమీడియా ఇలాంటి వాటిని ప్రత్యేకంగా, గతంలో జనసేన పార్టీ నుండి పోటీ చేసిన పసుపులేటి సుధాకర్ అనే వ్యక్తి గ్రామాల్లో లైట్లు వేయించి, తాను చేశా అని చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎంఎల్ఎ చేశాడు అని అడుగుతున్నావన్నారు. ఎంఎల్ఎ చేసిన పను చెప్పుకోక, పోయిన ఎన్నికల్లో పవన్‌కు ఓట్లు వేయమని చెప్పి మళ్లీ ఇప్పుడు జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు.

పలుచోట్ల చంద్రబాబు అరెస్టుకు నిరసనలు

ప్రజాశక్తి-కావలి

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ శనివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కావలి పట్టణ ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కావలి టిడిపి నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు టిడిపి నేతలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు శాంతియుతంగా బ్రిడ్జి సెంటర్‌లో "దొంగల రాజ్యం – దోపిడి రాజ్యం" "సీఎం డౌన్.. డౌన్.." "సైకో పోవాలి – సైకిల్ రావాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులతో జరిగిన వాగ్వాదంలో కొంత మంది టిడిపి నాయకులను ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసనలు తెలపకుండా ఉండేవిధంగా తెల్లవారుజామునే పోలీసులు టిడిపి ముఖ్య నాయకులను వారి వారి ఇంటి వద్దనే గృహనిర్బంధం చేశారు. టిడిపి శ్రేణులు మూకుమ్మడిగా ఒక్కసారిగా బ్రిడ్జి సెంటర్ వద్ద నినాదాలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు. మరికొంత మంది టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద, వారివారి ప్రాంతాల లో నల్ల జెండాలతో, పార్టీ జెండాలతో నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. కావలి టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడును ఆయన ఇంటివద్దే పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు. టిడిపి వికలాంగుల నాయకులు మండవ వెంకట్రావును, ఆయన అనుచరులను అరెస్ట్ చేసి 2వ పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. జి.రాజ్‌కుమార్ చౌదరిని అయన ఇంటివద్ద హౌస్ అరెస్ట్ చేశారు. నాయకులు మాట్లాడుతూ అరెస్ట్ చేసేందుకు సరైన కారణాలు చూపించకుండా నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా జగన్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం సరికాదన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును అరెస్ట్ ఉన్మాదానికి పరాకాష్టాన్ని మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా మండలంలోని నాయకులను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేశారు. టిడిపి అధ్యక్షుడిన వారి ఇంటి వద్ద అరెస్టు చేయగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ అక్రమ అరెస్టును ఖండిస్తూ తీవ్ర నిరసన తెలియజేస్తున్నారని, దాదాపు 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడు మచ్చలేని మనిషి చంద్రబాబు అని తెలిపారు. సంబంధంలేని విషయంలో అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. ఎఫ్ఐఆర్ కాపీలో పేరు లేకపోయినా అరెస్ట్ చేస్తున్నారని విమర్శించారు. ఇదొక ఉద్దేశపూర్వకంగా చేసిన అరెస్టుగా ఒక ఉన్మాది చర్యగా తాము భావిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం ప్రజలు చెప్తారని తెలిపారు. జిల్లా టిడిపి నాయకులు, కావలి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమవరపు మధు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంట్రా రఘురాం నాయుడు, ఎల్ సుధీర్ బాబు, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, రావి విజయ్ యాదవ్, ఆవుల సురేష్, మహమ్మద్, పైడి హర్ష, నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అరెస్టుపై టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని నరసాపురం గ్రామంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓర్వలేని జగన్ ప్రభుత్వం కక్షగట్టి తమ నాయకుడు చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం అన్యాయమన్నారు. అక్రమ కేసులతో టిడిపి నేతలు బెదరు అని హెచ్చరించారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన టిడిపి గెలుపు తథ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి, బిసిసెల్ నేత గంపల అనిల్ కుమార్, బట్టేపాటి సురేష్ నాయుడు, ఈదురు చెన్నయ్య, గుండాల కృష్ణ, బొద్దుకూరు సుదీర్, మెట్ట రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలు నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై సిఎం డౌన్ డౌన్ అంటూ నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం సరైంది కాదన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారన్నారు. అనంతరం ఎస్ఐ విశ్వనాథరెడ్డి సిబ్బందితో కలిసి నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. కార్యక్రమంలో మండల నాయకులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గాలిబోయిన లక్ష్మీ నరసయ్య, యలగాల వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, రామచంద్రయ్య, చంద్రబాబు, పావులూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన బంద్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని, నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకొని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయిస్తూ ఎటువంటి కారణాలు చూపకుండా అరెస్టులు చేయడం దారుణమని తెలిపారు. ప్రజలందరూ వైసిపి అవలంబిస్తున్న దుర్మార్గపు చర్యలను గమనిస్తూ రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారన్నారు. యువనేత లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న విశేష స్పందన ప్రజల్లో వైసిపి ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఈ కారణంగానే టిడిపి నేతలపై దాడులు అక్రమ అరెస్టులను చేయిస్తున్నారన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కలిగిరిలో శనివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చంచలబాబు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కాలం చెల్లిందని తప్పుడు కేసులు బనాయించిన సిగ్గుచేటని ఆయన అన్నారు. అరెస్ట్ అయిన టిడిపి నాయకులు, కార్యకర్తలను ఆయన పోలీస్ స్టేషన్ వెళ్లి ధైర్యం చెప్పి వచ్చారు. కార్యక్రమంలో కోకన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, కార్యదర్శి కాకు మహేష్, సిహెచ్ జయరామిరెడ్డి, బొగ్గవరపు వేణు, వెంగప నాయుడు, ఊసా మాల్యాద్రి, తాతయ్య, స్వర్ణ కొండయ్య, మొక్క హజరత్, కె.మల్లికార్జున పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ ముందస్తు సమాచారంతో పోలీసులు నాలుగు గంటలకు చేసి నిర్బంధించారు. ర్యాలీలు, ధర్నాలు చేపట్టారు. కలిగిరి సిఐ, కొండాపురం ఎస్ఐ ఎస్‌కె ఖాజావలి ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్కడికక్కడ పోలీసులు ఏర్పాటు చేసి ఆ పార్టీ నాయకులను అరెస్టు చేశారు. సాయంత్రం ఐదున్నర గంటల వరకు నాయకులను కార్యకర్తలను స్టేషన్‌లోనే ఉంచడం పట్ల ఆ పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంతకాలం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న టిడిపి సీనియర్ నాయకుడు గంటల లక్ష్మీనరసింహులు కార్యక్రమానికి హాజరు కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. ఆయనతో కలిసి పార్టీ కార్యకర్తలు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చెరుకూరి వెంకటాద్రి, చాగంటి కృష్ణ, బాలయ్య, పోలేని చంద్రబాబు, పోలేని రమేష్, కుంకు మోహన్ రావు, జాగర్లమూడి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని బస్టాండ్ సెంటర్‌లోని శనివారం టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్, మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు భారీగా చెరుకొని రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. దాంతో వాహనాల రాకపోకలు గంటసేపు నిలిచి పోయాయి. అనంతరం పోలీసులు చేరుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారన్నారు. ఇదివరకు జైలుకు వెళ్లిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన లాగే అందరూ జైలుకు వెళ్లాలని అనుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు ముజ్జ లక్ష్మీనారాయణ, తెల్లగొర్ల వెంకటయ్య, నాదెండ్ల రాజా, పోక మహేష్, పాలకొల్లు భాస్కర్‌రెడ్డి, మానం కొండలరావు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు లాబాన్, కొనిగిపోగు వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : కక్షతోనే చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయడం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాక్షస పాలనకు నిదర్శనమని టిడిపి నేతల ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని టిడిపి నేతల హౌస్ అరెస్టుపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి అదే రీతిలో టిడిపి నేతలను ఎక్కడ తమ తమ ఇళ్లలోనే హౌస్ అరెస్ట్ చేయడంతో టిడిపి నేతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీరుపై మండిపడ్డారు. చంద్రబాబుకి జగన్ భయపడి అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఇది చాలా హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. అనంతరం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, యువ నాయకులు సంధాని, నాయకులు ఖాదర్ బాషా, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ, జల్సా యాదవ్, సాయి, కొండలరావు, పులి సంధాని, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో సంగం పోలీసులు టిడిపి నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ బాబును ఇంటి వద్ద హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా హై వే, బస్టాండ్ సెంటర్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ నాగార్జున రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం పిరికి పంద చర్య అని మండిపడ్డారు.

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ సంగం మండలం అన్నారెడ్డిపాలెం సమీపంలో జాతీయ రహదారిపై టిడిపి నాయకులు ధర్నా చేపట్టారు. టిడిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మంజులా నాయుడు టిడిపి నాయకులు మెట్టు విజయ కృష్ణారెడ్డి కార్యకర్తలతో కలిసి రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టును వారు తీవ్రంగా ఖండించారు. సిఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జాతి రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది. కార్యక్రమంలో టీడీపి నాయకులు కిష్టయ్య, వేణు, బాలు, వెంకట స్వామి, నాని, తేజ, చరణ్ తేజ, ఫయాజ్, తదితరులున్నారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును శనివారం ఉదయం 5 గంటలకు నంద్యాలలో అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్యని ఆత్మకూరు టిడిపి నాయకులు నెల్లూరు పాలెం – ముంబై జాతీయ రహదారి వద్ద నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావును పోలీసులు హౌస్‌అరెస్ట్ చేశారు. ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికి ఉందా.. అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడును అర్ధరాత్రి సిఐడి పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్యగా దీన్ని తీవ్రంగా ఖండించారు. తప్పుడు కేసులు నమోదు చేసి ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు. టిడిపి నాయకులు నెల్లూరు పాలెం –ముంబై జాతీయ రహదారి వద్ద నల్ల బ్యాడ్జీలతో ధరించి నిరసన చేస్తూ నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం దుర్మార్గమని ఆందోళన చేపట్టారు. అనంతరం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేసి అనిసి వేసే ధోరణి రాష్ట్ర అధికార పార్టీ నాయకులు అవలంభిస్తుందన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడిని వెంటనే విడుదల చేయకపోతే టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ప్రతిపక్ష నాయకుల్ని తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలను కోవడం చాలా హేయమైన చర్యని తెలియజేశారు. ప్రజాస్వామ్యవాదులు అందరూ ఇలాంటి వాటిని ఖండించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని రాక్షస పాలన సాగుతుందని తీవ్రంగా హెచ్చరించారు. కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, చంద్రా వెంకటసుబ్బనాయుడు, సుంకర పెంచలయ్య చౌదరి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కౌన్సిలర్లు మాదాల శ్రీనివాస నాయుడు, గౌస్ బాషా, మాజీ కౌన్సిలర్ ఖాదర్ భాషా, షబ్బీర్, మీరామొహిదిన్, చెరుకూరు తిరుపతి నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు యస్దాని, మారుతి నాయుడు, తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. వివిధ మార్గాలలో జలదంకి చేరుకున్న, టిడిపి నేతలు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్నారు. నిరసనకు దిగగానే జలదంకి ఎస్ఐ పి.ఆదిలక్ష్మి అందర్నీ అరెస్టు చేసి పోలీస్ జీపులో జలదంకి స్టేషన్‌కు తరలించారు. ఉదయం 5 గంటలకే పూనూరు భాస్కర్ రెడ్డి, కంచర్ల వినోద్ నాయుడు, ఏపూరి రఘు, తదితరులను జలదంకి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పునూరు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని టిడిపికి ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని ఓర్వలేకనే అధికార పార్టీ ఈ చర్యలకు దిగింది టిడిపి నాయకులు మాజీ జెడ్పి చైర్మన్ చంచల బాబు యాదవ్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న టిడిపి నేతలను పరామర్శించారు. కేసు నమోదైన 16 మంది సాయంత్రం స్టేషన్ బెయిల్‌తో విడుదల చేశారు. పచ్చ పెంచల్ నాయుడు, మందపల్లి మాలాద్రి, వింత సుబ్బారెడ్డి, మునగాల తిరుమలరెడ్డి, ఒంగోలు మాలాద్రి, అక్కల మహేష్ రెడ్డి, మారుబోయిన నారాయణ, అమరయ్య, అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రమైన అల్లూరులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమానికి దిగారు. ఈ సందర్భంగా ర్యాలీగా వస్తున్న నిరసన కారులను పోలీసులు ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు. టిడిపి నాయకులు బీద గిరి, బుల్ల కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసులు, అరగల రమణయ్య తీవ్ర వాగ్వాదానికి దిగారు. నిరసన ర్యాలీకి ఎలాంటి అనుమతులు లేవని వారిని అడ్డుకున్నారు. పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

జగన్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

– నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి-కలిగిరి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయని గతంలో కూడా వైఎస్ పాలనలోనే రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లారని ఉదయగిరి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మండలంలోని వీర్న కొల్లు పంచాయతీలో శనివారం గడపగడప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నవరత్నాలు లబ్ధిదారులకు అందాయా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సిఎంగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాలూరు మాల్యాద్రి రెడ్డి, కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బొర్రా మస్తాన్ రెడ్డి, నోటి జనార్దన్ రెడ్డి, ములి రాధాకృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, ఎ.హజరత్ రెడ్డి, దేవిరెడ్డి హర్ష, బోరెడ్డి గంగాధర్, మధు, ఇర్మియ, మధు, మూలి రవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ జీపు జాతాకు ఆదరణ

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర వ్యాప్తంగా నెలకొంటున్న విద్యా సమస్యలను, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటూ ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ సంయుక్తంగా నిర్వహిస్తున్న జీపు జాతాకు జిల్లాలో విశేష ఆదరణ లభిస్తుంది. మొదటి రోజు నగరంలో ఈ జీపుజాతాను డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న ప్రారంభించారు. దామరమడుగు, యల్లాయపాళెం, రాజుపాళెం, కావలి ప్రాంతంలోని వెంగళరావు నగర్ ప్రాంతం, రామాయపట్నం పోర్టు, ఉలవపాడు, ఉదయగిరి, ఆత్మకూరు, సోమశిల, కలువాయి, పొదలకూరు, సంగం, బుచ్చి, తదితర ప్రాంతాల్లో వసతి గృహాలను ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా వసతి గృహాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం విద్యా సంస్కరణల పేరుతో తీసుకుంటున్న చట్ట విరుద్ధమైన నిర్ణయాలకు వ్యతిరేకంగా, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉన్నతమైన విద్యనభ్యసించినప్పటికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై యువతను చైతన్యపరిచి క్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ గడిచిన ఐదు రోజులుగా జిల్లాలో చేస్తున్న జీపు జాతాకు విశేష స్పందన కనిపించింది. జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం రైతుల నుంచి భూములు స్వాధీనం చేసుకొనే సమయంలో ఆయా ప్రాంతాల యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చినప్పటికీ, ఆ హామీలు కేవలం మాటలకు మాత్రమే పరిమితం అయ్యాయని, అమలుకు నోచుకోలేదని యువత ఆవేదన వ్యక్తం చేశారు. నగర నియోజకవర్గ పరిధిలోని 53వ డివిజన్ ప్రాంతం వెంకటేశ్వరపురం మెయిన్ రోడ్డు సమీపంలో నిరుపేదలు, బలహీన వర్గానికి చెందిన వారు గడిచిన 60 ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తుంటే అటువంటి ఇళ్లను అధికారులు ముందస్తు నోటీసులు పంపిణీ చేయకుండా కూల్చివేత ప్రయత్నాలు ప్రారంభిచారు. జిల్లా అధికారులు వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ బాధిత ప్రజలు ఆందోళన బాటపట్టారు. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం నగర కమిటీ బాధితులకు అండగా నిలిచి సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

వీక్షణం

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఒకపక్క అధికార పార్టీ నాయకులు, మరోపక్క ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓటర్లను ప్రసన్నం చేసుకొనే ప్రయత్నాలు తమదైన శైలిలో ప్రారంభించారు. ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ పోటా పోటీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఎస్‌పి కలెక్టర్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు బంధోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి ఘటనలు చోటు చేసుకొకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. తమ నాయకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు నగరంలో నిరసన కార్యక్రమాలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని పోలీసులు గుర్తించి నగరంలోని టిడిపి నాయకులను వారివారి ఇళ్ల వద్దనే బయటకు రాకుండా పోలీసు బంధోబస్తు ఏర్పాటు చేసి నాయకులను హౌస్ అరెస్టు చేశారు.

పోటాపోటీగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-జలదంకి

ఒంటేరు వరద రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి మాజీ ఎంఎల్ఎ ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి సొంత నిధులతో వినాయక చవితి సందర్భంగా బ్రాహ్మణక్రాకలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు శనివారం నాలుగో రోజుకు చేరాయి. ఇప్పటివరకు 24 టీములు పోటీలలో పాల్గొన్నాయి. మరో 14 టీములు పోటీలలో పాల్గొనాల్సి ఉందని ఆర్గనైజర్లు చందు విష్ణువర్ధన్ రెడ్డిలు తెలిపారు. ఇంకా ఔత్సాహికులైన యువకులు క్రికెట్ పోటీలలో పాల్గొనాలని ఉంటే, ఆదివారం వరకు సభ్యత్వం నమోదు చేసుకోవచ్చన్నారు. శనివారం షీల్డ్ లెవన్స్ కావలి వర్సెస్ చత్రపతి శివాజీ తాటిచెట్లపాలెం టీములు తలపడ్డాయి. వీరిలో షీల్డ్ లెవన్స్ టీము విజేతగా నిలిచింది. లూజర్స్ లెవెల్స్ వర్సెస్ ఆర్‌సిపాలెం యూత్ బ్రాహ్మణక్రాక వారు పోటీపడగా ఆర్‌సి పాలెం యూత్ బ్రాహ్మణక్రాక గెలిచింది. ప్రవీణ్ లెవెన్స్ కావలి వర్సెస్ సూపర్ లేవెన్స్ గువ్వగుంటపాలెం పోటీల్లో నిలవగా ప్రవీణ్ లెవెల్స్ కావలి గెలుపొందింది. బుడంగుంట లెవెల్స్ వర్సెస్ ఇన్‌స్పైర్ వారియర్స్ కావలి టీములు ఆడగా ఇన్‌స్పైర్ వారియర్స్ టీము గెలుపొందింది. ప్రతిరోజు 8 టీములు పోటీల్లో పాల్గొంటాయని ఆర్గనైజర్లు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి కొడవలూరు

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మండలంలోని ఇద్దరు ఉపాధ్యాయులను స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. కొడవలూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని టి. లక్ష్మీ భవాని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా నార్తురాజుపాలెం పిఎం కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఓ లక్ష్మి రాష్ట్ర ఉత్తమ ఇంగ్లీష్ ప్రొఫిసియన్సీగా ఎంపికయ్యారు. వీరిద్దరూ 5వ తేదీన గురుపూజోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డులను అందుకొన్నారు. రాష్ట్ర పురస్కారాలకు వీరిద్దరినీ ఎంఇఒ కార్యాలయ సిబ్బంది శనివారం శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జి వసంతకుమారి మాట్లాడుతూ మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను రాష్ట్ర అవార్డులు దక్కడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 ఎన్ అంకయ్య, ఉపాధ్యాయుడు రాజశేఖర్ శర్మ, సిఆర్ పి లు ఎం దయాకర్, చలపతిరావు, శ్రీ హరి బాబు, కార్యాలయం సిబ్బంది విజయమ్మ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శనివారం కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా " రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడా పోటీలు" అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 42వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్లో 18 కొత్త జిల్లాలకు సంబంధించిన యువతీ, యువకులు (మెన్, విమెన్)మొత్తం 540 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలను ఉద్దేశించి ఎంఎల్ఎ మాట్లాడుతూ యువతీ యువకులందరూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని కోరారు. కార్యక్రమంలో కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్, కావలి ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్, కావలి డివిజన్ డిప్యూటీ డిఇఒ, కావలి మండలం ఎంఇఒ, జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షులు లావణ్య, సెక్రెటరీ పి.చిరంజీవి, ట్రెజరర్ మణి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల పి.డి.ప్రసాద్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, అన్ని జిల్లాలకు సంబంధించిన మేనేజర్లు, కోచ్‌లు పాల్గొన్నారు.